




# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, నవంబర్ 7, 2023 పేజీలు :


## మరోసారి
# నన్ను ఆశీర్వదించండి

- మీకు కష్ట కాలంలో తోడున్నది నేను
- గ్రామాలను కడిగిన ముత్యంలా చేశా
- ఈ నెల 10 న భారీ ఎత్తున నామినేషన్ వేస్తా
- నా నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ పసునూరి దయాకర్, కడియం శ్రీహరి వస్తారు
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కి తన మొదటి సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మొదటిసారి పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి ఉన్న నన్ను ఆశీర్వదించి గెలిపించారు. రెండవసారి తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీ అయిన నన్ను గెలిపించారుమూడవసారి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తే నన్ను గెలిపించి మంత్రిని చేశారుమీకు కష్ట కాలంలో తోడున్నాను మీకు వెన్నంటే ఉంటాను ఎన్నికలప్పుడు వచ్చే ప్రతిపక్ష నాయకులను నమ్మకండి మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. సీఎం కేసీఆర్ హయాంలో బంగారు తెలంగాణ. పాలకుర్తిని అభివృద్ధి చేసింది నేనే. పాలకుర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దాను. గత పాలకుల హయాంలో -మిగతా 2లో

## ఊరూ వాడ ఏకమై
# కాంగ్రెస్‌కు జై కొడుతున్నారు

- పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి
- జిల్లా కేంద్రంతో పోటీపడి పరకాలను అభివృద్ధి చేసుకుందాం
- కార్యకర్తలకు తోడుంటా-కష్టనష్టాలను విచారిస్తా
- చల్లా ధర్మారెడ్డి అహంకారం నియోజకవర్గానికి శాపంగా మారింది
- ఓటు ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోండి-
- ఎన్నికల ప్రచార యాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి



**వరంగల్ (పరకాల), నవంబర్ 6, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఊరూరా వాడ వాడ జై కాంగ్రెస్ జయహెూ రేవూరి నినాదాలతో మారుమోగిపోతున్నాయి. ప్రచారానికి వెళ్లిన ప్రతిచోట ఘన స్వాగతాలు, మహిళల మంగళ హారతులు, యువకుల కేరింతలతో ప్రచార పర్వం ఆద్యంతం ఆసక్తిగా కొనసాగుతోంది. ప్రచారంలో భాగంగా ఉదయం లక్ష్మీపూర్ నుంచి మొదలైన యాత్ర అయిబోత్ పల్లి, వెంకటాపూర్, నాగారం మీదుగా సాగుతుంది. యాత్రలో ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో వెనుకబడిపోయిన పరకాల నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంతో పోటీపడి అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరకాల అభివృద్ధి కోసం తన శాయశక్తులు వెచ్చిస్తానన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మాటిచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. చల్లా ధర్మారెడ్డి అహంకార పూరిత వైఖరి నియోజకవర్గానికి శాపంగా మారిందని అన్నారు. అహంకారులను ఎదిరించి -మిగతా 2లో

## అర్హులకు సంక్షేమ పథకాలు అందాలంటే
# కాంగ్రెస్‌ను గెలిపించాలి

**-వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ, నవంబర్ 6, మనం న్యూస్ :** అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పతకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 4 వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో భాగంగా సోమవారం హన్మకొండ 4 వ డివిజన్ లో యాదవనగర్ సర్కిల్ నుండి ప్రారంభమై కృష్ణ కాలని, గౌతం నగర్, దుర్గా కాలని మీదుగా సాగి రెడ్డి కాలని వద్ద ముగిసింది. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టింది అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించింది.ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ-మిగతా 2లో

# రోజు రోజుకి జోష్ పెంచుతున్న గులాబీ పార్టీ

**-గులాబీ పార్టీలోకి వలసల వెల్లువ**



**నడికూడ, నవంబర్ 6, మనం న్యూస్ :** ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్, బిజెపి నాయకులు చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన యువ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలు, బిజెపి మత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీలను వీడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని బిఆర్ఎస్ గెలుపుకోసం యువత ముందుండాలని కోరారు.పార్టీలో చేరినవారిలో జమలపురం కర్నాకర్, కోడెం రాకేష్, తంగెళ్ళ ప్రియతం రెడ్డి, తాల్లపెల్లి సాయికృష్ణ, బండి అజయ్, కిన్నెర రాజుకుమార్, పుస్కూరి రామోజీ, పాడి వంశీకృష్ణ, బాషబోయిన రోహిత్, వరికెల సాయికృష్ణ, సిట్టే శంకర్ రావు, నాగుర్ల వెంకటేష్, ఇట్టబోయిన అజయ్, మోడే నితీష్, -మిగతా 2లో

### అర్హులకు సంక్షేమ పథకాలు అందాలంటే

# కాంగ్రెస్‌ను గెలిపించాలి



**మొదటి పేజీ తరువాయి...** ఇండ్లు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్మెంట్ అందలేదు, ఒక్క డిఎస్‌సి లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నెల లోపే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బి శ్రీధర్ యాదవ్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పోరే టర్ హన్మకొండ రాజేందర్, సీనియర్ నాయకులు బి కుమార్ యాదవ్, అనిల్, శివ, శ్రీధర్, కొంటె సుకన్య సతీష్, నల్ల సత్యనారాయణ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ తెలుగు క్రైస్తవ సభలు





శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్ : 2023 అక్టోబరు 31 నవంబరు 1,2 తేదీలలో రాజమండ్రిలో జరిగిన 2వ ప్రపంచ తెలుగు క్రైస్తవ సభలు చాలా ఘనంగా, దేవుని నామమహిమార్థమై జరిగాయి. ఉదయకాలం క్రైస్ట్ వర్షిప్ సెంటర్‌లో , సాయంత్రం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగిన సభలలో ఆహ్వానించబడిన దేవుని సేవకులు అద్భుతమైన సందేశాలను అందించారు. ప్రతి రాత్రిసభలో డా. జాన్‌వెస్లీగారు సువార్తను అందించి ప్రతి ఒక్కరి నిమిత్తం ప్రార్థించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలనుండి దేవుని ప్రజలు ఈ సభలలో పాల్గొన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరూ ఆత్మలో బలపడ్డామని సాక్ష్యమిచ్చారు. ఆన్‌లైన్‌లో కూడా సుమారు 100 దేశాల ప్రజలు ఈ సభలను వీక్షించారు. సభల నిమిత్తం సహకరించినవారిని, ప్రయాసపడినవారిని ద్వైవజనులు డా. జాన్‌వెస్లీగారు అభినందించారు. సమస్త మహిమ ఘనత ప్రభువైన యేసుక్రీస్తునకే చెల్లునుగాక.









# మరోసారి నన్ను ఆశీర్వదించండి

**మొదటి పేజీ తరువాయి....** పాలకుర్తి అభివృద్ధి శూన్యం. కేసీఆర్ సహకారంతో పాలకుర్తి ని అన్నింటిలో ముందు వరుసలో ఉంచానని తెలిపారు.పాలకుర్తి లో యాభై పడకల దవాఖాన మంజూరు చేయించిన.రాష్ట్రంలో అత్యధిక డబుల్ బెడ్ రూమ్లు పాలకుర్తి నియోజకవర్గంలో కట్టించాను.కొన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ లకు స్థలం లేకపోతే, నా సొంత ఖర్చులతో స్థలాన్ని కొని కట్టించాను.పాలకుర్తి, బొమ్మెర, వల్మిడిలను కలిపి టూరిజం హబ్ గా తీర్చుదిద్దినన్నారు.వల్మీడి దేవస్థానన్ని మరో భద్రాద్రి గా తీర్చి దిద్దినన్నారు. వెయ్యి కోట్లతో రోడ్లను బాగుచేయించాను. గ్రామాలను కడిగిన ముత్యంలా చేశాను మరోసారి నన్ను ఆశీర్వదించలని తెలిపారు. ఈనెల 10న మరోసారి నామినేషన్ వేస్తానని,



కార్యకర్తలతో నాయకులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేస్తానన్నారు. మరోసారి నన్ను గెలిపిస్తే ఇల్లు లేని పేదవాడికి గృహలక్ష్మితో ఇల్లు కట్టిస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న యువతకు నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఊరికి ఒక 100 మధికి ఉద్యోగాలను కల్పిస్తానన్నారు. నాకు తోడుగా ఉండండి నన్ను మరోసారి గెలిపించండన్నారు. బంగారు పాలకుర్తిని చేసే బాధ్యత నాదన్నారు.ముదిరాజుల విషయంలో కాంగ్రెస్ పిచ్చి చిల్లర ప్రచారాలు చేస్తుందని,వారి హక్కుగా వున్న చెరువును ఏదో చేశానని నాపై బురద జల్లుతున్నరు. ముదిరాజ్ లకు చేపలను అందించి వారిని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కెసిఆర్ అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా నా కోసం ఈ 24 రోజులు కష్టపడండి మీ కోసం నేను ఐదేళ్లు కష్ట పడుతానన్నారు. అంతకముందు మంత్రి ఎర్రబెల్లి ప్రతి శాసనసభ ఎన్నికల్లో నామినేషన్ వేసే ముందు తమ ఆనవాయితీ ప్రకారం వారి భార్య ఉషా దయాకర్ రావు తో కలిసి హనుమకొండలో గల హనుమాన్, సాయిబాబా ఆలయాలు, ఐనవోలు మల్లిఖార్జున స్వామి ఆలయం, తమ ఇంటి ఇలవేల్పు యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం, తొర్రూరు దర్గా, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు.

### ఊరూ వాడ ఏకమై

# కాంగ్రెస్‌కు జై కొడుతున్నారు

**మొదటి పేజీ తరువాయి...** గద్దె దింపాలని కోరారు. దళితులను కించపరిచి మాట్లాడడం, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించడం ధర్మారెడ్డికి అలవాటే అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రజలు ఓటు ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకోలేకపోతే మరో ఐదేళు బాధపడాల్సి వస్తుందని అన్నారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి కి అండగా ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు ఉత్తమ్ దల్వి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రేవూరి ప్రకాశ్ రెడ్డి వంటి నీతి గల నేతను ఎన్నుకుంటేనే అవినీతి అక్రమాలకు చెక్ పడుతుందన్నారు. అభివృద్ధి కావాలంటే పనిచేసే సత్తా ఉన్న నేతలను ఎన్నుకోవాలని కోరారు. అభివృద్ధి ఎజెండా నినాదాన్ని ఎత్తుకున్న నాయకుడికి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## రోజు రోజుకి జోష్...

**మొదటి పేజీ తరువాయి...** గోరింటల అభిలాష్, కొడెం సృజన్, సూదుల సాయిచరన్, కొడెమ్ ప్రణీత్, బాణాల ప్రణయ్, కొడేం శ్రీరామ్, జుక్కుజువ్వ తిరుపతి, రవి లతో పాటు 50 మందికి పైగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, మండల నాయకులు నందికొండ గణపతి రెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొడేపాక కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు తాల్లపెళ్ళి రమేష్, నాయకులు పాడి చంద్రారెడ్డి, వర్ణం శ్రీధర్ రెడ్డి, తాళ్లపెల్లి రవీందర్, వర్ణం సునీల్ తదితులున్నారు.

## పల్లా గెలిచే వరకు నిద్రపోయేదే లేదు

### బీఆర్ఎస్ నేత బక్క నాగరాజు యాదవ్‌కు ఘన సన్మానం




**జనగామ, సెప్టెంబర్ 6, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పంపించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు పక్కా ఖాయమని, పల్లా గెలుపు కోసం నిర్విరామంగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర టిఆర్ఎస్ నేత బక్క నాగరాజు యాదవ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు బక్క నాగరాజు యాదవ్ బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా పలువురు నాయకులు, యాదవ సంఘం నాయకులు, బక్క నాగరాజు ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బక్క నాగరాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో పనిచేసిన అనుభవంతో పార్టీ అభివృద్ధికి, అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం యాదవుల అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జ పరశు రాములు, సలేంద్రి కొమురయ్య, యెల్లబోయిన కొమురయ్య, వెంకటేశ్వర్లు, బోళ్ల సంపత్, మారబోయిన రాజు, కొండబోయిన రాజు, సింగరి ప్రశాంత్, ఆరేళ్ళ నరేష్, కాస భాస్కర్, గాజుల నరసింహులు, బొంగు శ్రీధర్, సింగరి రాములు, మేడిదుల ప్రవీణ్ పాల్గొన్నారు.

## జీడికల్ బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**లింగాలఘణపురం, నవంబర్ 6, మనం న్యూస్ :** సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన మరో భద్రాద్రిగా వెలిసిన మండలంలోని జీడికల్ గ్రామంలోని శ్రీ వీరాచల రామచంద్రస్వామి దేవాలయంలో స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల గోడపత్రిక సోమవారం ఈవో శేషుభారతి దేవస్థానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం మహోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 26 న ప్రారంభమై డిసెంబర్ 9 న ముగిస్తాయి అన్నారు. డిసెంబర్ 1 న స్వామివారి కళ్యాణం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కొండబోయిన రాములు, కుర్రముల మోహన్, భరత్ కుమార్, మల్లేష్, ఎల్లా గౌడ్, వెంకన్న, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, భార్గవచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన వడ్డెర సంఘం, ఎమ్మార్పీఎస్



**పాలకుర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు బిఎన్ రమేష్ కుమార్ మాదిగ, పాలకుర్తి మండలం వావిలాల గ్రామ వడ్డెర సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి బిఆర్ఎస్ పార్టీకి, సీఎం కెసిఆర్ కి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయ గల ఎర్రబెల్లి దయన్న ను భారీ మెజారిటీ తో గెలిపిస్తామన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజుకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





**-ఊరూరా కోలాటాలు హారతులతో స్వాగతం**
**-కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**హసన్‌పర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోలాటాలు హారతులతో బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్లాపూర్, మునిపల్లి, దేవన్నపేట, మండలంలోని జయగిరి, అనంతసాగర్, మడిపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో మహిళలు యువకులు వృద్ధులు మంగళహారతులు కోలాటాలతో బ్రహ్మరథం పట్టారు. ఎన్నికలలో భాగంగా ఆయా గ్రామాలలో గడపగడపకు వెళ్లి ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు ఆయా గ్రామాలలో రోడ్ షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఏడు అంశాలను ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పది సంవత్సరాల నుండి పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ పరిపాలించడంలో విఫలమైందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బడుగు బలహీన వర్గాల వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, టిపిసిసి ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 55 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గడ్డం శివరాం, నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక భాస్కర్, ఎల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాష బోయిన రాజన్ బాబు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, నాయకులు కుమారస్వామి, సారంగపాణి, సునీల్, మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రవి, కిషన్ జయగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, పల్లె దయాకర్ ,రేణిగుంట అశోక్, మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి, గీకురు గట్టు స్వామి, అనంతసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ బండ చంటి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామంచ దయాకర్, మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, సర్పంచ్ సుమలత విజయకుమార్, మాజీ సర్పంచ్ శ్రీరామ్, కోమటిపల్లి మాజీ సర్పంచ్ వీరస్వామి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల కుప్పగా రాష్ట్రం





**-కలగా మారిన విద్య వైద్యం ఉపాధి ఉద్యోగాలు**
**-రోడ్డున పడుతున్న యువత**
**-బిజెపి అభ్యర్థి డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి**

**నర్మెట్ట, నవంబర్ 6, మనం న్యూస్ :** బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ చెబుతున్న రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగాలు కలగా మిగిలి యువత రోడ్డున పడుతున్నారని బిజెపి అభ్యర్థి డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. మండలంలోని మల్కపేట, హనుమంతపురం, బొమ్మకూర్, కనిపోయిన గూడెం, వెల్దండ, అమ్మాపూర్ లలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ బిఆర్ఎస్ లపై విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత మహిళలు బిజెపిలో చేరుతున్నారని అన్నారు. స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయారని కోళ్లను తినేవారు పోతే గొర్లను తినేవారు వచ్చారన్న సందర్భంగా ఇప్పుడున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గత 8 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏమి చేయకపోగా తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడం ప్రజలు గమనించాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుద్యోగ భృతి మూడు ఎకరాల భూమి దళిత బంధు గిరిజన బందు బీసీ బందు అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని రుణమాఫీ సైతం నేటికీ 50 శాతం మందికి అమలు కాలేదని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో బిజెపిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే డబ్బులు ఇంజన్ సర్కార్ తో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గమనించి ఓటేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ జిల్లా కార్యదర్శి సౌడ రమేష్ పార్లమెంటు కో కన్వీనర్ కొంతమంది శ్రీనివాస్ ఇన్చార్జ్ బల్ల శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బుడుగు రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు షాకేల్లి రాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు శశిధర్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, శివ, పండుగ రమేష్, కరుణాకర్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ రాజు, నరేష్, బిజెపి మండల శాఖ ఉపాధ్యక్షులు వినోద్, కొన్ని రాజు, రాజబోయిన జహంగీర్, చెవుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి ప్రయాగ నాగభూషణ శర్మ, మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, మేడబోయిన మధు, బీజేవైఎం మండల అధ్యక్షులు పౌలు రాజు, గిరిజన మచ్చ మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు జనగిరి నాగేశ్వర్, ధర్మోర్చా మండల అధ్యక్షులు కొమురవెల్లి మహిళా మోర్చా అధ్యక్షురాలు బిజెపి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**పాలకుర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 80 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంపిటిసి కమ్మగాని పుష్పలీల నాగన్న ఆద్వర్యంలో సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో చేరారు. బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సుభాష్ తో ఎస్సీ కాలనీకి చెందిన గాదెపాక రామచందర్, ఫాస్టర్ కుమార్, ఎడవెల్లి యాకసాయిలు, ఎడవెల్లి పెద్ద సోమయ్య, గాదెపాక మల్లయ్య, గాదపాక మహేందర్, గాదెపాక సోమయ్య, డప్పు కలాకారుల సంఘం అధ్యక్షులు గాదెపాక శ్రీధర్, గాదపాక మమత, వెంకటమ్మ, సోమక్క, గాదెపాక ఐలమ్మ, ఎడవెల్లి సాయమ్మ, గాదెపాక ఇందిర, గాదెపాక ఎల్లమ్మలకు యశస్విని రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అభయమిచ్చారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు కమ్మగాని నాగన్న, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జలగం కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమమల్లయ్య, డాక్టర్ జీ.యాకసోమయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గాదెపాక ఎల్లయ్య, ఎడవెల్లి దండయ్య, కత్తుల నరేష్, పెనుగొండ రమేష్, మామిండ్ల యాకన్న, పన్నీరు వెంకన్న, యువజన నాయకులు ఎడవెల్లి సునీల్ మహాజన్ లు తదితరుల మండల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో మైనార్టీల చేరిక



**కాటారం, నవంబర్ 6, మనం న్యూస్ :** కాటారం మండల కేంద్రంకు చెందిన పలువురు మైనారిటీలు మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్, రాష్ట్ర యువ నేత జక్కు రాకేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం సాధ్యమని, పుట్ట మధు తోనే మంథని అభివృద్ధి చెందుతుందనే ద్యేయంతో పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మొహమ్మద్ జామీర్ ఖాన్,మొహమ్మద్ ముబీన్ బైగ్, మొహమ్మద్ సమీర్ షైక్ తజోద్దీన్, షైక్ తౌసిఫ్, మొహమ్మద్ సుల్తాన్, మొహమ్మద్ అక్మల్, మొహమ్మద్ అస్లాం, సద్దాం, చోటే మహేబూబ్, చంద్ పాషా ఉన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి మాట్లాడాలి



**భీమదేవరపల్లి, నవంబర్ 6, మనం న్యూస్ :** తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ముద్దసాని కోదండ రామిరెడ్డి ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక పొత్తుల పేరుతో పారిపోయాడని భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్ విమర్శించారు. మండలంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ పై ప్రొఫెసర్ కోదండరాం చేసిన వ్యాఖ్యలను జడ్పిటిసి వంగ రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడుతూ బూర్జువా సిద్ధాంతాలు కలిగిన కోదండరాం కాంగ్రెస్ పార్టీతో ఎలా పొత్తు పెట్టుకుంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కోదండరాం ను ఆదరిస్తే, ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల ద్వారా ప్రజాక్షేత్రం లోకి వచ్చి గెలిచి చూపాలని స్పష్టం చేశారు. డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీ పంచన చేరిన కోదండరాం, నేడు కెసిఆర్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ వైస్ ఎంపీపీ



**హసన్‌పర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండ రత్నాకర్ రెడ్డి బిఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు, సోమవారం అనంతసాగర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీ సందర్భంగా వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు ను కలిసి మంతనాలు జరపడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పూర్వం కాంగ్రెస్ నాయకులు కొంతమంది గత నాలుగు రోజులుగా మంతనాలు జరిపి నాగరాజు ర్యాలీ సందర్భంగా ఇరువురిని కలిపినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం కొంతకాలంగా వైస్ ఎంపీపీ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుటకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం అందుకున్న నాగరాజు సోమవారం బండ రత్నాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి పుష్ప గుచ్చం ఇచ్చి ఆహ్వానించడం జరిగినది. దీంతో త్వరలోనే బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం.

## కిట్స్ వరంగల్ ఈఈఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాష్ బొచ్చుకి డాక్టరేట్







**వరంగల్, నవంబర్ 6, మనం న్యూస్ :** వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్ డబ్ల్యూ) లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సుభాష్ బొచ్చు కి హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జెయన్‌టియుహెచ్) పీహెచ్‌డీ డిగ్రీ ని ప్రధానం చేసినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సుభాష్ బొచ్చు తన పిహెచ్‌డి థీసిస్‌ను "వోల్టేజ్ అండ్ ఫ్రీక్వెన్సీ కంట్రోలర్స్ ఫర్ స్టాండ అలోన్ విండ్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్" పేరుతో సమర్పించారు అంతే కాకుండా ఆయన కిట్స్ వరంగల్ లోని డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ వి రాజగోపాల్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేశారు అని తెలిపారు. "భవిష్యత్ తరాల అవసరాలను తీర్చడానికి, స్థిరమైన లోడ్ డిమాండ్, దేశ విద్యుత్ సరఫరా వృద్ధిని నిర్ధారించడానికి, సుభాష్ గ్రిడ్‌కు కనెక్ట్ కాని గ్రామీణ విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేకమైన స్టాండ్-అలోన్ విండ్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్‌ను రూపొందించారు. ఈ వ్యవస్థ గ్రీన్ ఎకో ఫ్రెండ్లీ ఎనర్జీ సిస్టమ్‌లతో అంతర్గత వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను కూడా అందిస్తుంది అని ప్రిన్సిపాల్ తెలిపారు. అతను ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారని అన్నారు. కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అండ్ హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోకరెడ్డి, విండ్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్ రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు సుభాష్ ని శుభాకాక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ వి రాజగోపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ ఈఈఈ హెడ్, డా జి రాజేందర్, అందరూ డీన్లు, అన్ని హెడ్స్ అధ్యాపకులు, సిబ్బంది హెడ్, ఫిసికల్ సైన్సెస్ అండ్ కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరాచారి, హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ద్వారా పిహెచ్‌డి ని పొందడం పట్ల ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి వలసలు



**దేవరుప్పుల, నవంబర్ 6, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం పెద్ద తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ అధ్వర్యంలో 10 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎన్నికల ఖర్చులకు విరాళాలు అందజేత



**వరంగల్ (సంగెం), నవంబర్ 6, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గం బిఆర్ ఎస్.అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి సంగెం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని కేసిఆర్ కాలనీ (నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు) వాసులు వారు రూ.10116/-, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, యాదవ సంఘం నాయకులు వేల్పుల చేరాలు రూ.20000/- అందచేశారు. నిత్యం ప్రజల శ్రేయస్సుకోసం పరితపించే చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**



**ములుగు, నవంబర్ 6, మనం న్యూస్ :** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలు అనుమతి తీసుకోవాలన్నారు. అదేవిధంగా వార్తా పత్రికలు, ఈ-పేపర్ లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. 109 ములుగు నియోజకవర్గ పరిధిలో గల 9 మండలాల్లో 7 మండలాలు వాజేడు, వెంకటాపురం 119 భద్రాచలం పరిధిలో వస్తున్నాయని, ఈ మండలాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి, ఛేంజ్ ఆఫ్ లొకేషన్, ఛేంజ్ ఆఫ్ నోమెన్‌క్లాచర్స్ గురించి ఐదు కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కొరకు అదనపు పోలింగ్ కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, నామినేషన్ దాఖలు చేసే సమయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల రేడియస్ లోపు నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థితో కలిపి 5 మందికి అనుమతి ఉంటుందని, మొత్తం 3 వాహనాలు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను ఆర్ఓ నిశితంగా పరిశీలించాలి





**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య**

**-వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన**

**వరంగల్, నవంబర్ 6, మనం ప్రతినిధి :** 2023 శాసన సభ సాధారణ ఎన్నికలలో అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను ఆర్ఓ నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో మూడవ రోజు జిడబ్ల్యూఎంసీ లో ఏర్పాటు చేసిన106 వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగే నామినేషన్ ల ప్రక్రియను ఆమె పరిశీలించారు. గత శు క్రవారం నుండి సోమవారం వరకు ఐదుగురు అభ్యర్థులు 6 నామినేషన్లు దాఖలు చేశారని, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ ప్రక్రియ సమర్థంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్ఓ షేక్ రిజవాన్ బాషా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఎలెక్టోరల్ పరిశీలన గదిని నోటీసు బోర్డుపై ప్రదర్శించిన నామినేషన్లు వేసిన వివరాలు, నామినేషన్ల సహాయక కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితా లను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలంలో నమోదు చేసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపి, అభ్యర్థి పోటి చేసే పార్టీ గుర్తులను తెలియజేశారా లేదా, మొదలైనవి పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదితర అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజవ్వాన్ బాషా, అదనపు కమిషనర్ అనిస్సూర్ రషీద్, ఏఆర్ ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ఒక నామినేషన్ మాత్రమే దాఖలు



**జిడబ్ల్యూఎంసీ, నవంబర్ 6, మనం న్యూస్ :** సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా జన్ను ప్రమీల, వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్ రిజ్వాన్ బాషా కు నామినేషన్ పత్రాలు అందజేశారు. సోమవారం నాడు వరంగల్ తూర్పు జిడబ్లుఎంసీ లోని ఆర్ఓ కార్యాలయంలో ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యింది.

## అధికార పార్టీ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**వర్ధన్నపేట, నవంబర్ 6, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని మండల సీనియర్ నాయకులు అబ్బిడి రాజి రెడ్డి ఆధ్వర్యంలో అధికార పార్టీ నుండి ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## వర్ధన్నపేటలో బిఆర్ఎస్ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 6, మనం న్యూస్ :** సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని ఒకటవ డివిజన్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ కోసం మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఒకటవ డివిజన్ మాజీ కో అప్షన్ సభ్యులు ఎండి అన్వర్ డివిజన్ అధ్యక్షులు జాగిళ్ళ వీరస్వామి, డివిజన్ కన్వీనర్ ఆరెల్లి నాగార్జున, డివిజన్ 100 ఓట్ల ఇన్చార్జీలు తోట రవి, ఎండి అక్బర్, శ్రీరాముల రాజు, మహిళ నాయకులు దుబాసిలక్ష్మి బాయ్, కొంద్ర లక్ష్మి, పెద్దబోయిన దేవేంద్ర ఎండి ఆఫీజ, మాగంటి జయలక్ష్మి, ముఖ్య నాయకులు కొంద్ర యాదగిరి, మహమ్మద్ షఫీ, చంద్రగిరి ప్రవీణ్, దుబాసి కొమురయ్య, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూట్రిషన్ కిట్ల సరుకులు మాయం



**పర్వతగిరి, నవంబర్ 6, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్లలో సరుకులు మాయమవుతున్నాయని బాధిత మహిళలు ఆందోళన చేపట్టి ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు. పరిస్థితి ఉధృతంగా మారడంతో డయల్ 100 కు ఫోన్ చేయగా ఆస్పత్రికి పోలీసులు చేరుకొని విచారించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కిట్లలో కొన్ని సరుకులు గడువు ముగియడంతో తొలగించామని వైద్య సిబ్బంది అంటున్నప్పటికీ అవి కనీసం మచ్చుకు కూడా కనపడకుండా చేస్తున్నారని బాధిత మహిళలు పేర్కొన్నారు.

# హసన్‌పర్తిలో కాంగ్రెస్ పార్టీకి బారీ షాక్

**-బిఅర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్స్ పార్టీ సిటీ ప్రధాన కార్యదర్శి బొక్క కుమారస్వామి**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్**



**హసన్‌పర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రధాన కార్యదర్శి బొక్క కుమార్ సోమవారం హన్మకొండ లోని ఆరూరి రమేష్ నివాసంలో తన అనుచరులతో 100 మందికి పైగా వర్ధన్నపేట నియోజకవర్గ బి అర్ఎస్ పార్టీ అభ్యర్థి, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని, పార్టీలో చేరిన వారిని పార్టీ కాపాడుకుంటుదని వారికి సముచిత స్థానం ఇస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొక్క మార్థమ్మ, మాజి %వీ=ా% మండల అధ్యక్షులు మేకల రమేష్, సోనియా, శ్రీధర్ గౌడ్, బొడ ఐలయ్య, జన్ను సురేందర్, ప్రేమ కుమార్, మొగిలి, రవీందర్, ప్రభాకర్, సుమన్, అనిల్, రవి, చక్రి, జ్యోతి, మాధవి, అలెక్య, ఇసాక్, భాగ్య, ఇందిరా, రమ, మల్లికాంబ, ప్రేమలత, స్వప్న, రంజిత్, నవీన్, సుమలత వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాపిషెట్టి శ్రీధర్, ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, సీనియర్ నాయకులు రవీందర్, సతీష్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ గౌడ సంఘం కడియం శ్రీహరికే మద్దతు

**-రాష్ట్ర అధ్యక్షులు గట్టు రమేష్ గౌడ్**



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 6, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ గౌడ సంఘం భారత రాష్ట్ర సమితి అభ్యర్థులకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు రమేష్ గౌడ్ తెలిపారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కినదని అనేక గ్రామాలలో ఆయన పేరు చెబితే ఒక మంచి నాయకుడని, ఒక అభివృద్ధి ప్రదాత అని చెప్పడం చాలా ఆశ్చర్యం వేసిందని ఎందుకంటే ఆయన గౌడ సంఘానికి గౌడ కమిటీ హాల్ల కు అదేవిధంగా రేణుక ఎల్లమ్మ మా కులదైవం అయినటువంటి గుళ్లకు కూడా అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత ఆయనకు దక్కినది అన్నారు. అందుకోసమే సోమవారం తెలంగాణ గౌడ సంఘం ప్రత్యేకంగా కడియం శ్రీహరి గెలుపు కోసం పని చేయాలని నియోజకవర్గంలోని గౌడ కులస్తులందరూ తప్పకుండా ఆయనకు ఓట్లు వేయాలని తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత కడియం శ్రీహరికి దక్కినదని కల్లుగీత కార్మికుల కోసం అనేక పోరాటాలు నిర్వహించామని ఈ నియోజకవర్గంలో సోమవారం ాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు కూడా అనేక సౌకర్యాలను కల్పిస్తున్నదని తప్పకుండా కడియం శ్రీహరి ని గెలిపించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఐలోని సుధాకర్ గౌడ్ గౌడిశాల సూరజ్ రాష్ట్ర నాయకులు ఘటేష్ గౌడ్, గట్టు రమేష్, సంపత్, సమ్మయ్య, పులి యాకయ్య, తాళ్లపల్లి జగన్నాథం, పులి రమేష్, స్వామి గౌడ్, ఐలోని మల్లేశం, పొన్న శ్రీనివాస్ లతోపాటు చిన్న పెండ్యాల, చిలుకూరు, తాటికొండ, గన్పూరు, శివునిపల్లి, నష్కల్, ఇప్పగూడెం గ్రామాలకు చెందిన గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్టేషన్ గన్‌పూర్‌లో ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి ఏసోబు నామినేషన్





**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 6, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొట్టే ఏసోబు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందజేశారు. అభ్యర్థితో పాటు కుమార్, నాగరాజు, ప్రసాద్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టే ఏసోబు మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ని నేను సోమవారం నామినేషన్ మొదటిసారిగా వేశానని తెలంగాణలో యువతకు నిరుద్యోగులకు అనేక మోసం చేసిన ప్రభుత్వాలను ఓడించడానికి నిర్ణయం తీసుకొని ధర్మ సమాజ్ పార్టీ వైపున నామినేషన్ విశారదన్, మహారాజు ఆశీస్సులతో ప్రజల వద్దకు వెళ్తానని వారు తెలిపారు. ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు రాక కుటుంబ భారమై నానా ఇబ్బందులు పడుతున్నారని ఇటు రైతులకు గిట్టుబాటు ధర లేదని పండించిన పంటలు అమ్ముకునే పరిస్థితిలో లేరని విపరీతమైన ధరలు వస్తువుల పైన పెరిగి తెలంగాణలో ఎందుకు పుట్టామా అంటూ యువత తిట్టుకుంటున్నదని అందుకోసమే యువత వైపున నామినేషన్ వేసి ఈ ప్రజలను చైతన్యవంతులను చేసి తప్పకుండా గెలుస్తామని వారన్నారు. ఇప్పటివరకు మూడు నామినేషన్లు స్టేషన్ఘన్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆరవ తేదీ వరకు మూడు నామినేషన్లు మాత్రమే వచ్చాయని వారు తెలిపారు.

## రాజకీయ లబ్ధికోసం కులాల మధ్య కొట్లాటకు రాజకీయ నాయకుల చిచ్చు



**పాలకుర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకొనడానికి ఎన్నికల ప్రచారంలో నాయకుల అనుచిత వాక్యాలు మాట్లాడుతూ కులాల మధ్య సిచ్చు పెడుతున్నారని పాలకుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పారిశ్రామిక సహకార సంఘం భవనములో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ప్రచారంలో ముదిరాజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడటం సబబుకాదని అన్నారు. చేపలు పట్టే కులవృత్తి జీవిస్తున్న నిరుపేద కుటుంబాలే రాష్ట్రములో ఉన్నాయని, రాజకీయ ప్రయోజనాల కోసం ముదిరాజ్ లను కించపరుస్తున్నారని రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగి రిజర్వేషన్ ప్రకారంగా బీసీ-డి వర్గీకరణతో ఇబ్బంది పడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ-డి నుంచి బిసి-ఎ కు మార్పు బిల్లు అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపితే ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా కులవృతిలను కనుమరుగు చేసే విధంగా మాట్లాడుతూన్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు మామిండ్ల యాకయ్య, శంకటబోయిన రమేష్ జీడీ శోభన్, దాసరి మధు, జీడీ మనోహర్, దేశబోయిన అశోక్, జీడీ సమ్మయ్య, జీడీ నాగరాజు, ఆంజనేయులు, మధు, సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా గెలిపిస్తే

## తలెత్తుకునేలా పోరాటాలు చేసిన

**కరీంనగర్ నవంబర్ 6 మనం న్యూస్:** “తనను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా పోరాటాలు చేసిన. కేంద్రం నుండి వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. అవినీతి మరక లేకుండా మచ్చ లేని జీవితాన్ని కొనసాగిస్తున్నా. కేసీఆర్ నియంత, కుటుంబ, అవినీతి పాలనపై యుద్ధం చేసిన. రెండుసార్లు జైలుకు పంపినా, 30 కేసులు పెట్టిన భయపడకుండా పోరాడిన.” అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కేసీఆర్ కు అధికారమిచ్చిన పాపానికి అవినీతి, అక్రమాలతో తలదించుకునేలా అవినీతి పనులు చేసిన చరిత్ర బీఆర్ఎస్ నేతలదని మండిపడ్డారు. తాను అభివృద్ధి గురించి, అవినీతి, అక్రమాల గురించి మాట్లాడితే గంగుల కమలాకర్ మతం గురించి మాట్లాడుతుండటం విడ్డూరమన్నారు. కరీంనగర్ లో అవినీతి కంపును భరించలేని ప్రజలు గంగులను ఓడించేందుకు సిద్ధమయ్యారన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలే ఆయనను ఓడించేందుకు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కరీంనగర్ లో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందన్నారు. కొద్దిసేపటి క్రితం కమాన్ పూర్ లో కొత్తపల్లి మండల నాయకులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో విస్తృతం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...బీఆర్ఎస్ నేతలు దుకాణం మూసేసుకున్నరు. ఎన్నికల ప్రచారమే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలే ఆ పార్టీ కోసం పనిచేసే పరిస్థితి లేదు. ఈసారి బండి సంజయ్ ను గెలిపించాలని కంకణం కట్టుకున్నారు. బీఆర్ఎస్ తరపున ప్రచారం చేసే వాళ్లను వచ్చే స్థానిక సంస్థల్లో కూడా ఓడిస్తామని హెచ్చరిస్తున్నరు.నన్ను మీరంతా ఎంపీగా గెలిపిస్తే పార్టీ నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశమిస్తే... పోరాటాలు చేసిన. కేసీఆర్ నియంత, రజాకార్, కుటుంబ పాలనపై యుద్ధం చేసిన. లాఠీదెబ్బలు తిన్న. రక్తం చిందించిన. కేసులు పెట్టినా భయపడలే. అన్ని వర్గాలకు అండగా ఉంటూ జైలుకు పోయేందుకు వెనుకాడలే. కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన. ప్రజలంతా తలెత్తుకునేలా చేసిన. అవినీతి ఆరోపణలు లేకుండా పనిచేసిన. నా అఫిడవిట్ అందుకు నిదర్శనం. నేను మచ్చలేని జీవితాన్ని గడిపిన అని గర్వంగా చెబుతా. ఏ గుడికి వచ్చి ప్రమాణం చేసేందుకు నేను సిద్ధం. అబద్దాలు ఆడటంతో కేసీఆర్ ఏక్ నెంబర్ అయితే... కేటీఆర్ దస్ నంబర్. ఆయన ముఖం చూస్తేనే ఎంత కుళ్లు ఉందో అర్ధమవుతోంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చిన్న ముచ్చటని సిగ్గులేకుండా కొట్టిపారేస్తుండు. నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తాననే హామీలను అమలు చేయకుండా నిరుద్యోగుల భవిష్యత్తును దెబ్బతీసిండు. ఇప్పుడు సిగ్గ లేకుండా మళ్లీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ వేస్తానని దొంగ మాటలు చెబుతున్నడు. నిరుద్యోగులు తినడానికి తిండిలేక ఒక్క పూట భోజనం చేస్తూ... ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నడు.

## నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు



**హనుమకొండ టౌన్, నవంబర్ 6, మనం న్యూస్ :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తూపరాని సీతారాం, జిల్లా గౌరవ అధ్యక్షులు పెంద్యాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈరోజు విశాల్ భవన్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఈపీఎస్ నాయకులు రిటైర్డ్ ఆర్టీసీ నాయకులు పిఎల్ఎన్ రావు జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నారాయణగిరి వీరన్న, స్టేట్ కమిటీ మెంబర్ ఎండి అబ్దుల్ రహీం లు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే నా లక్ష్యం

### -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, నవంబర్ 6, మనం న్యూస్ :** నియోజవర్గంలోని ఖానాపురం మండలంలో పాకాల లో గోదావరి నీళ్ళు తెప్పించి రెండు పంటలు పండే విధంగా సస్యశ్యామలంగా చేసి రైతుల అభివృద్ధి కోసం పాటుపడినానని మరోసారి గెలిపించి ఆయకట్టు కాలువలకు మరమత్తు చేయించే భాధ్యతను అప్పగించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపురం మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూర్, రంగాపురం, రాగంపేట, ధర్మరావుపేట్ ఉమ్మడి మంగళవారి పేట, బుధరావు పేట్ గ్రామాలలో పాల్గొన్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందినదని, కెసిఆర్ ప్రభుత్వం రైతుల కోసం రైతు బీమా, రైతు బంధు, పంట నష్ట పరిహారం లాంటి సంక్షేమ పథకాలను అందించి రైతే రాజ్యంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. మంగళవారి పేట పరిధిలో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని సిసి రోడ్లు వేయడంతోపాటు రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటించి పచ్చని వాతావరణాన్ని పెంపొందింప చేసామన్నారు. వృద్ధాప్య పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా సంక్షేమ పథకం అందజేశామన్నారు. మరొకసారి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రాగానే సంక్షేమ పథకాలను డబుల్ చేసి ప్రజలకు అందజేస్తుందని తెలియజేశారు. 70 ఏళ్లలో గత పాలకులు ఎందరో ఎమ్మెల్యేలు వచ్చి వెళ్లారు వారు ఖానాపూర్ మండలాన్ని ఏమి అభివృద్ధి చేశారని అడుగుతున్నానని అన్నారు. దళిత బంధు, బీసీ బందు కులాల వారిగా సంక్షేమ పథకాలు అందించి తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కెసిఆర్ ఉండిపోయారని అన్నారు. ఎన్నికలు పూర్తికాగానే గృహలక్ష్మి ఇండ్లను నిర్మించుకునే వారికి నిధులను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేమనపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట్రామ్, నరసయ్య, గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఉండి వినియోగించుకోకపోతే ప్రశ్నించే హక్కును కోల్పోవడమే

### - డాక్టర్ అనితా రెడ్డి



**హనుమకొండ, నవంబర్ 6, మనం న్యూస్ :** నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన “ఓటు విలువ” అనే అంశంపై హన్మకొండ లోని స్వధార్ మహిళా ఆశ్రయం లోని మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యం తో హనుమకొండ అర్బన్లో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా చేయడం అందరి బాధ్యత అని అన్నారు, ఒటు మన హక్కు అని, ఓటు ఉండి కూడా వినియోగించు కోకపోతే ప్రశ్నించే హక్కును కోల్పోవడమేనని అన్నారు, ఓటు విలువ తెలియడం లేదంటే నీ విలువ నీకు తెలియడం లేదని అర్థం అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఓటుహక్కు ఉన్న వారంతా వినియోగించుకోవాలని సూచించారు. మారుమూర ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెరుగుతుండగా విద్యా వంతులు, మేదావులు ఉన్న అర్బన్ లో తక్కువగా నమోదవడం సిగ్గు పడే విషయం అని అన్నారు. ఓటేసేందుకు ఆసక్తి చూపడం లేదంటే సమాజంలో మంచి మార్పుని కోరు కోవడం లేదని అర్థం, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వి నియోగం చేసుకోవాలని, ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటి దని దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు నిజమైన సేవ చేసే నాయ కుడిని ఎన్నుకోనే విధంగా ప్రజలు చైతన్యవంతం కావాలని డాక్టర్ అనితా రెడ్డి సూచించారు. అనంతరం ఒటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా స్వేచ్ఛగా వేస్తామని డాక్టర్ అనితా రెడ్డి మహిళల చే ప్రతి చేయించారు మా వంతు బాద్యత గా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నమ్మిన నర్సంపేట, హనుమకొండ ప్రజలను మోసం చేసిన ద్రోహి రేవూరి

**-పరకాల అభివృద్ధి చెందలేదని అన్న సన్నాసులు పరకాల వారుకారు..**

**-నియోజకవర్గ భౌగోళికస్వరూపం తెలియని వారు పరకాల అభివృద్ధి చెందలేదంటే విడ్డూరంగా ఉంది..**

**-పరకాల నియోజకవర్గ ప్రజలను అడిగి తెలుసుకోండి..**

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో పరకాల అభివృద్ధి చెందిందా.. బిఆర్ఎస్. ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందిందా**

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**గీసుగొండ, నవంబర్ 6, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్. అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం గీసుగొండ మండలం ఎలుకుర్తి గ్రామంలో జోరుగా సాగుతోంది. గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళల మంగళహారతులతో పార్టీ శ్రేణులు కేరింతలతో కోలాహలంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని అంటున్న కాంగ్రెస్ నాయకులు కళ్లుండి చూడలేని గుడ్డివారు. వెనుకబడిపోయిన పరకాల నియోజకవర్గాన్ని సిఎం కేసీఆర్ చొరవతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా అవిర్భవించడానికి అడుగులు వేస్తుంది. అక్కడ చెల్లని వారు ఇక్కడ ఎదో చేస్తా అంటే నమ్మేస్థితిలో పరకాల ప్రజలులేరని అన్నారు. పరకాల ప్రజలు చైతన్య వంతులు వారు కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మరని అన్నారు. పరకాల నియోజకవర్గాన్ని విచ్ఛిన్నం చేసి తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్, బిజెపి పార్టీలేనని అన్నారు. ప్రజలు ఓటు ఆయుధాన్ని సద్వినియోగం చేసుకొని మంచి చేసే బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత అభ్యున్నతికి కోసం కేసీఆర్ ఆరాటం : ఎమ్మెల్యే చల్లా



**గీసుగొండ, నవంబర్ 6, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం మచ్చపూర్, హర్జ తండా గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసత్యాలు, అబద్దాలు మాత్రమే ప్రతిపక్షాల ఆయుదాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ఆయుధాలనున్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలని ప్రతి ఒక్కరికి రాష్ట్రంలో అమలవుతున్న, బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఢిల్లీ దొంగలను నమ్మితే తెలంగాణ భవిష్యత్ అంధకారమవుతుందని, నేటికి తెలంగాణ రాష్ట్రం మీద సవతి ప్రేమ చూపిస్తున్నారని, మోదీ తెలంగాణ రాష్ట్రం మీద ఎలాంటి ప్రేమ లేదని అన్నారు. దళిత బంధుతో దళిత అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారాని, ఎస్సిలకు ఇచ్చిన అసైన్డ్ భూములను పట్టా భూములుగా గుర్తిస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టారని అన్నారు.50 ఏండ్ల పాలనను కాంగ్రెస్ కు అప్పగించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండి పదేండ్ల అవుతున్నది. ఆ రోజుకు ఈ రోజుకు తేడా ఏమిటి, అభివృద్ధి ఎలా జరిగింది ప్రజలే గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్‌బి నగర్ ప్రచారంలో భవానీ రెడ్డి



**ఎన్జీఓస్ కాలనీ, నవంబర్ 6, మనం న్యూస్ :** ఎల్‌బి నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి ప్రచారంలో టిపిసిసి అధికార ప్రతినిధి మరకంటి భవానీ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి రెబల్ అభ్యర్థిగా డాక్టర్ బండి శ్రీనివాస్




**హుజురాబాద్, నవంబర్ 6, మనం న్యూస్ :** హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి గా డాక్టర్ బండి శ్రీనివాస్ సోమవారం నామినేషన్ వేశారు. శ్రీనివాస్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా, కాకతీయ విశ్వవిద్యాలయ జేఏసి మెంబర్ గా తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేశారు. అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేయుచున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి బజార్ లో ఆయనకు మిత్ర సంబంధాలు ఉన్నాయి. అట్లాగే కలిసిన ప్రతివ్యక్తి పేరుతో పిలిచే నాయకుడుగా అందరికి సుపరిచితుడు. ముఖ్యంగా యువత పెద్దఎత్తున తమ మద్దతును ప్రకటించినారు. ప్రధానంగా దళిత, బిసి, వెనుకబడిన వర్గాల ప్రజలతో మంచి స్నేహ సంబంధాలు కొనసాగిస్తున్నారు. కంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను వెనుకకు తోసి పార్టీలో, ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు.

# ప్రలోభాలపై గట్టి నిఘా

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్, నవంబర్ 6, మనం ప్రతినిధి :** ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం ఆమె వరంగల్లోని ఎంజీఎం కూడలి వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలేన్స్ టీం నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిఘా బృందాలు సమర్థంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట, నియోజకవర్గాలకు 3 చొప్పున, వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 4 అత్యాదునిక సాంకేతిక కెమెరాలతో వాహనాలను ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వెంకట రమణ, బృంద సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ సిపిఎంను గెలిపించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



**పాలకుర్తి, నవంబర్ 6, మనం న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే ఎన్నికల్లో ప్రజాతంత్ర. సామాజిక. లౌకిక పోరాట శక్తులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని మంచుపుల గ్రామంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకర్ల బాబు అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ. మూడు నినాదాలతో సిపిఎం ఎన్నికల్లో ప్రజల ముందుకు పోతుందని చెప్పారు. సిపిఎం కు అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఇవ్వండి అని అడుగుతామని అలా ప్రాతినిధ్యం ఇస్తే కార్మికులు, రైతులు. వ్యవసాయ కూలీల మహిళలకు. బడుగు బలహీన వర్గాలకు. విద్యార్థులు. యువకులు. దళితులు. గిరిజనులు వంటి సామాన్యుల హక్కుల కోసం చట్టసభల్లో పోరాడుతామన్నారు. భవిష్యత్ పోరాటాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందని. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని. నియంత్రిత చట్టాలను తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదాని అంబానీ లాంటి కార్పొరేట్ కుబేర్లకు కట్టబెడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో ఉన్న పార్టీని గద్దదించటం అవసరమని స్పష్టం చేశారు. బిజెపి గెలవకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.బిజెపి భావాజలాన్ని ప్రజల మనసుల నుంచి తొలగించేందుకు వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహిస్తామన్నారు. గతంలో శాసనసభలో పార్లమెంటులో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్రకు గణనీయమని చరిత్ర ఉందని వివరించారు. కమ్యూనిస్టులు బలంగా చట్టసభల్లో ఉన్న కాలంలోనే ఉపాధి హామీ చట్టం. సమాచార హక్కు చట్టం. అటవీ హక్కుల చట్టాలు వచ్చాయన్నారు. ఆర్థిక సంస్కరణలో ప్రైవేటీకరణకు పెద్దపీట వేయకుండా అడ్డుకట్ట వేసింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల్ని కార్మికుల్ని కాపాడే పోరాటాలు నిర్వహించామన్నారు. ఆ పోరాట చరిత్రను తెలంగాణ ప్రజలు మననం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, కాకర్ల పెద్ద సోమయ్య, కాకర్ల రమేష్, కాకర్ల పద్మ, ఎల్లయ్య, కాకర్ల పెద్దబాబు, కొండయ్య, బిక్షపతి, లక్ష్మి, యాకలక్ష్మి, యాదమ్మ, లచ్చమ్మ, బుచ్చమ్మ, వెంకటయ్య, కాకర్ల ప్రవీణ్, చంద్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు

# స్వరాష్ట్రంలో పథకాలకు నోచుకోని ఉద్యమకారులు

### -ప్రొఫెసర్ కోదండరాం



**నర్సంపేట, నవంబర్ 6, మనం న్యూస్ :** ఉద్యమకారుల పోరాటంతో విద్యార్థుల ఆత్మ బలిదానంలో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంన్లో ఉద్యమకారులు నియంత నీడలో సంక్షేమ పథకాలకు కూడా నోచుకోలేదని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర కో కన్వీనర్ అంబర్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మబలిదానం చేసుకున్న స్వరాష్ట్రంలో స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అభివృద్ధికి సంకెళ్లు వేయబడ్డాయని నిరసనలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను అణిచివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం నిరసనలు వ్యక్తం చేస్తే అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కూడా కనీసం ఉద్యమకారులకు,అర్హులైన వారికి అందించకపోవడం శోచనీయమని, నియంత పోకడలు, దొర అహంకారానికి ఎమ్మెల్యేల విధానాలు అద్దం పడుతున్నాయని తిరగబడదాం తరిమికొడదాం. మరోసారి ఉద్యమకారులు అందరూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో ఈ ఎన్నికల్లో తిరగాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చుకుందామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ కన్వీనర్ రవీందర్రావు విద్యార్థి నాయకుడు దండెం రతన్ కుమార్ ఉద్యమకారులు వేముల సాంబయ్య గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే మతిభ్రమించి మాట్లాడుతున్న కడియం



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబరు 6, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఓటమి భయంతోనే మతిభ్రమించి మాట్లాడుతున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొలిపాక సతీష్ కుమార్ స్టేషన్ఘన్పూర్ ఎస్ సి ఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ నీతినిజాయితీగా ఉంటూ మచ్చలేని మహానేత అని చెప్పుకుంటున్న కడియం మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. కడియంను గెలిపిస్తే నియోజకవర్గంలో గుండాగిరి, పెత్తనం పెరుగుతుందే తప్పా అభివృద్ధిలో ఒరిగేదేమి లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గమని చెప్పుకుంటున్న కడియం సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారే తప్పా అభివృద్ధి చేసిందని లేదన్నారు. బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి శూణ్యమని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్దిని చూపిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంగడుపుచున్నారని తెలిపారు ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉండి కూడా నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాల కాలంలో వరగా పెట్టింది ఏమీ లేదని. ఇద్దరి మధ్య తగాదాలు గొడవలు ఒకరిపై ఒకరు విమర్శలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదంటూ ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, నేతలను విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని అధికారంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందని టిఆర్ఎస్ నాయకులు అభ్యర్థి కంటున్న కలలు నిజం కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో , చింత ఎల్లయ్య, జంపాల శ్రీనివాస్, గట్టు కోటి, రేండ్ల యాదగిరి, రేండ్ల సమ్మయ్య, జ్యోతి, మౌనిక మామిళ్ల శ్రీనివాస్ తిరుపతి రెడ్డి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.